## మంత్రి కేటీఆర్ పర్యటన ఇలా..

- ఉదయం 9.30 గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చేరుకుంటారు.
- 9.45 గంటలకు హనుమకొండలో ఆర్అండ్బీ గెస్ట్హౌస్ను ప్రారంభిస్తారు. ఐటీ టవర్, కుడా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తారు.
- 10.10 గంటలకు బంధం చెరువు వద్ద 15 ఎంఎల్డీ ఎస్టీపీని, దర్గా కాజీపేటలో బస్తీ దవాఖాన ప్రారంభం.
- 10.30 గంటలకు నిట్ జంక్షన్ ప్రారంభం.
- 10.45 గంటలకు మడికొండలోని ఐటీ పార్కులో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ ప్రారంభం.
- 11.30 గంటలకు బాలసముద్రంలోని హయగ్రీవాచారి గ్రౌండ్లో బహిరంగసభలో పాల్గొంటారు.
- మధ్యాహ్నం 1గంటకు హనుమకొండలో నూతన బస్టాండ్కు శంకుస్థాపన చేస్తారు.
- 1.20 గంటలకు అలంకార్ జంక్షన్ ప్రారంభం.
- 1.40 గంటలకు పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్, లాండ్రీమార్ట్, స్మార్ట్ లైబ్రరీ ప్రారంభం.
- 1.50 గంటలకు భద్రకాళీ సస్పెన్షన్ బ్రిడ్జి, మ్యూజికల్ ఫౌంటేన్, ప్లానిటోరియం, మున్నూరుకాపు భవన్కు శంకుస్థాపన. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపట్టే రూ.250 కోట్ల టఫిడ్కో, రూ.50 కోట్ల స్మార్ట్ సిటీ పనులకు శంకుస్థాపన.
- 2.00 గంటలకు భరోసా సెంటర్ ప్రారంభం.
- 2.15 గంటలకు పద్మాక్షి రోడ్డులో రజక భవన్ ప్రారంభం. లాండ్రోమార్ట్ నిర్మాణానికి శంకుస్థాపన
- 2.30 గంటల నుంచి 3.00 గంటల వరకు భోజన విరామం.
- 3.00 గంటలకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దూపకుంటలో డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభం.
- 3.15 గంటలకు వరద ముంపు నివారణ పనులకు శంకుస్థాపన.
- 3.30 గంటలకు ఖిలావరంగల్లో సంక్షేమ పథకాల పంపిణీ.. లబ్ధిదారులతో బహిరంగసభ.
- 4.45 గంటలకు తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సందర్శన
- 5.00 గంటలకు వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం.
- 5.30 గంటలకు మామునూరు ఎయిర్పోర్టు నుంచి హైదరాబాద్కు బయలుదేరుతారు.





మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్న నూతన ఆర్అండ్బీ గెస్ట్హౌస్ భవనం



ప్రారంభానికి ముస్తాబైన అలంకార్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఫౌంటేన్

# ఓరుగల్లులో నేడు ప్రగతి పండుగ

### మంత్రి కేటీఆర్తో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

### గ్రేటర్లో ఇప్పటికే సకల వసతులు . మరో రూ.వెయ్యికోట్లతో అభివృద్ధి పనులు

- దూపకుంటలో డబుల్ బెడ్రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ ప్రారంభం
- హనుమకొండలో ఐటీ టవర్, రూ.100 కోట్లతో నూతన బస్టాండ్కు భూమిపూజ
- వరంగల్ పశ్చిమంలో బీఆర్ఎస్ బహిరంగ సభ.. 'తూర్పు'లో 'సంక్షేమ సభ'
- ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు
- రామన్న పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దయాకర్రావు, ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం, ఎమ్మెల్యే నరేందర్



ఖిలావరంగల్లో సభ ఏర్పాట్లను పరశీలిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



పోతన నగర్లోని అధునాతన ధోబీఘాట్



సంక్షేమ సభకు ముస్తాబైన ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్

వరంగల్, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి) /వరంగల్, (నమస్తే తెలంగాణ) : సంక్షేమ, అభివృద్ధి సర్కారు ఆధ్వర్యంలో వరంగల్ నగరం మరింత ప్రగతి సాధించేందుకు బాటలు పడుతున్నాయి. తొమ్మిదన్నరేండ్లుగా వరంగల్ మహానగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరోసారి భారీ స్థాయిలో అభివృద్ధి పనులను చేపడుతున్నది. ఇందులో భాగంగా రూ.వెయ్యి కోట్లతో పూర్తయిన, కొత్తగా చేపడుతున్న పనులకు మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు రామన్న పర్యటనకు ఓరుగల్లు ముస్తాబైంది. ఆయనకు స్వాగతం పలుకుతూ రహదారులు, జంక్షన్లు, కూడళ్లలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలు వెలిశాయి. అడుగడుగునా బీఆర్ఎస్ జెండాలు రెపరెపలాడుతుండటంతో నగరం గులాబీమయమైంది. నగరంలో వసతుల కల్పనతో పాటు ఐటీ రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లేలా భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారు. మడికొండలోని ఐటీ పార్కులో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ కార్యకలాపాలను ప్రారంభించనున్నారు. హనుమకొండలో కొత్తగా నిర్మించే ఐటీ టవర్కు భూమి పూజ చేస్తారు. హనుమకొండలో రూ.100 కోట్లతో నిర్మించే బస్టాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. స్మార్ట్ సిటీ పనులు, డిజిటల్ లైబ్రరీ, ఆరు జంక్షన్లను ప్రారంభిస్తారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సభలో ప్రసంగిస్తారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దూపకుంటలో రూ.139 కోట్లతో నిర్మించిన 2200 డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభిస్తారు. ఖిలావరంగల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇక్కడే వాకింగ్ గ్రౌండ్లో సుమారు 60వేల మంది లబ్ధిదారులతో నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఇక్కడే 3వేల గృహలక్ష్మి, 4,100 దివ్యాంగ పింఛన్లు, 3వేల గుడిసెవాసుల పట్టాలు, వెయ్యి కల్యాణలక్ష్మి, 1100 దళితబంధు, 350 షాదిముబారక్, 200 మైనారిటీ బంధు, బీసీ బంధు, 381 మందికి పంట నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంప్ఆఫీస్ను సందర్శిస్తారు. సాయంత్రం వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ సమావేశంలో అధికారులతో కలిసి పాల్గొంటారు. ఆయాచోట్ల కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఎక్కడా లోటు రాకుండా చూడాలని అధికారులతో సమీక్షలు నిర్వహించారు. సభలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.



కేసీఆర్ భవన్ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సారయ్య

## పరిశీలించిన మంత్రి, చీఫ్ విప్, ఎమ్మెల్యేలు

హనుమకొండ/ఖిలావరంగల్, అక్టోబర్ 5: వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజవర్గాల్లో మంత్రి కేటీఆర్ పర్యటన, సభ ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్రెడ్డి, బస్వ రాజు సారయ్య తదితరులు గురువారం పరిశీలించారు. సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమంలో దాస్యం, తూర్పులో నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో సభలకు భారీ ఏర్పాట్లు చేశారు. తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్లో 60 వేల మందితో సంక్షేమ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక్కడ మంత్రి దయాకర్రావు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పర్యటనలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జపాన్ టెక్నాలజీతో సభా ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. హనుమకొండ, వరంగల్ నగరాల్లో దారుల వెంట భారీ కటౌట్లు, గులాబీ జెండాలు కట్టారు. 'థాంక్యూ కేసీఆర్ సార్', 'థాంక్యూ కేటీఆర్ సార్' అంటూ ఏర్పాటు చేసిన కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. మంత్రి కేటీఆర్కు కనీవినీ ఎరుగని విధంగా స్వాగతం పలుకుతామని ఎమ్మెల్యేలు వివరించారు.



బాలసముద్రంలోని మున్సిపల్ గెస్ట్హౌస్లో అధికారులతో సమీక్షిస్తున్న ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్ భాస్కర్

## చీఫ్విప్ సమీక్ష

అధికారులు సమన్వయంతో పనిచేసి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ సూచించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని మున్సిపల్ గెస్ట్హౌస్లో సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు, ఇతర లబ్ధిదారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్అండ్బీ గెస్ట్హౌస్ను సందర్శించారు. హయగ్రీవాచారి మైదానంలో కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్రెడ్డి, రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ తదితరులున్నారు.





మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న భరోసా సెంటర్




## తెలుసుకుందాం

1. ఆరావళి పర్వతాల్లో ఎత్తయిన శిఖరం ఏది? ● గురు శిఖర్
2. జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మొదటి భారతీయుడు? ● జి. శంకర్ కురుప్
3. ప్రస్తుతం కనుగొన్న మూలకాల సంఖ్య ఎంత? ● 118



## పదసృష్టి

**కింది** పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Apple

Ex : Ape





## పెద్దల మాట

నేటి నేర ప్రపంచానికి కారణం.. దుర్గుణం, ఆకలి మాత్రమే!

● ఆస్కార్ వైల్డ్

## కథ

# దురాశ

రంగాపురం గ్రామంలో కొందరు దాతలు.. పేదలకు ఆర్థిక సాయం చేయాలని అనుకున్నారు. సాయం పొందాలనుకునేవారిని రచ్చబండ దగ్గరికి రమ్మని చాటింపు వేయించారు. వారు వరుస క్రమంలో వస్తుంటే.. ఒక్కొక్కరికి రూ. 500 నోటు చొప్పున ఇవ్వసాగారు దాతలు. అయితే, అదే గ్రామానికి చెందిన శరభయ్య దురాశపరుడు. వరుసలో నిలబడి డబ్బులు తీసుకున్నాడు. ఆ తర్వాత తన ముఖం కనిపించకుండా, గాయపడినట్లు కట్టు కట్టుకొని రూ.500 నోటు ఇంకోటి తీసుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ ముఖానికి రంగు పూసుకుని వచ్చి.. మళ్లీ ఒక రూ. 500 నోటు తీసుకున్నాడు. ఇలా తనకు లభించిన మూడు నోట్లనూ తీసుకొని, తన మిత్రుడైన కనకయ్యను కలిశాడు. కనకయ్య కూడా రూ. 500 సాయం పొందాడు. అప్పుడు శరభయ్య.. ''మిత్రమా! నేను మూడుసార్లు వెళ్లి మూడు 500 నోట్లు సంపాదించాను. నీకు ఒక్క నోటే వచ్చింది'' అన్నాడు. అప్పుడు కనకయ్య.. ''అలా మోసం చేసి దక్కించుకున్న సొమ్ము నిలవదు! వెళ్లి, వాళ్ల డబ్బు వాళ్లకు ఇచ్చేసి రా!'' అని సలహా ఇచ్చాడు. కానీ శరభయ్య వినలేదు. వచ్చిన డబ్బును చొక్కా జేబులో పెట్టుకొని చెరువు గట్టుకు వెళ్లాడు. చొక్కాను గట్టు మీదే ఉంచి, స్నానం చేసేందుకు చెరువులో దిగాడు. ఇంతలో ఒక కోతి వచ్చి, అతని చొక్కాను పట్టుకొని పరిగెత్తింది. ఇది శరభయ్య గమనించలేదు. ఆ కోతి అతని చొక్కాలో ఉన్న మూడు 500 నోట్లను తీసుకొని, చొక్కాను దూరంగా పడవేసి.. ఊరి రచ్చబండ దగ్గరికి చేరింది. అక్కడే ఉన్న దాతలు.. డబ్బులు పూర్తిగా పంచేసి, ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. అప్పుడే ఆలస్యంగా ముగ్గురు పేదవాళ్లు అక్కడికి వచ్చారు. దాతలు వారిని చూసి.. ''అయ్యో! డబ్బులు అయిపోయిన తర్వాత వచ్చారే! ముందు వస్తే బాగుండేది!'' అన్నారు. ఇంతలో డబ్బులతో వచ్చిన కోతి.. అక్కడ ఉన్న అరటి పండ్లను తీసుకొని, నోట్లను అక్కడే పడేసి వెళ్లిపోయింది. ఆ డబ్బులను చూసిన దాతలు సంతోషించి.. తాము గమనించనప్పుడు ఆ కోతి తమ డబ్బు తీసుకొని పోయిందని భావించారు. వాటిని ఆ ముగ్గురు పేదవాళ్లకూ పంచారు. అక్కడ చెరువులోంచి బైటికి వచ్చిన శరభయ్య.. తన చొక్కా కోసం వెతికాడు. దూరంగా చొక్కా కనిపించినా.. అందులో డబ్బులు లేవు. విషయం తెలిసిన మిత్రుడు కనకయ్య.. ''నేను చెప్పలేదా! దురాశ పనికి రాదంటే నువ్వు వినలేదు. ఆ డబ్బు ఎక్కడికి చేరాలో అక్కడికే చేరి ఉంటుంది'' అన్నాడు.

**నీతి :** దురాశ పనికి రాదు.

● సంగనభట్ల చిన్న రామకిష్టయ్య







ఎం. హారిక, రాయిగిరి.

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

## పూరించండి



_oy



_ird

జవాబు

(తలకిందులుగా) జవాబులు : Boy, Bird

## లెక్కలతో ప్రయాణం

ఇచ్చిన ఆధారాలను బట్టి, కూడికలు-తీసివేతలు చేస్తూ.. ఎలుక తన ఆహారాన్ని చేరే దారి చూపండి.

